రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

# నైతిక ఒంటరితనం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

షుమారు రెండు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం గుజరాత్ లో జరుగున "స్నూప్ గేట్" ఆరోపణపై ఎంక్వయిరీ కమిషన్ వేయాలని నిర్ణయించింది. గుజరాత్ ప్రభుత్వము అప్పటికే ఈ విషయముపై కమిషన్ ను నియమించింది, అది దాని పనిలో కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం కేవలం రాజకీయమే. వారు కేవలం గుజరాత్ ప్రభుత్వాన్ని మరియు ప్రధాన మంత్రిత్వ అభ్యర్థి అయిన శ్రీ నరేంద్ర మోడీ గారిని ఇబ్బందిపెట్టుడం కోరకే దీనిని తలపెట్టారు. కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగము చేయడమే కాకుండా తాము నియమించిన కంమిషన్ కూడా ఉద్దేశపుర్వకముగా కక్షసాధింపు, దురహంకారముతో వ్యవహరిస్తున్నది. గత పది ఏళ్ళగా యు.పీ.ఎ. ప్రభుత్వం దురహంకారానికి చిహ్నంగా వ్యవహరించింది. దురహంకారము రాజకీయ పతనానికి నాంది. దురహంకారికి అణుకువ ఉండదు. ఈ దురహంకారం, సమాజంలోని వివిధ వర్గాలకు ఆమోదయోగ్యం కానందున, వారికి దూరము అవుతారు.

అసలు ఈ కమిషన్ ఏమి అయినది? పదవీవిరమణ చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులను ఒకరితరువాత మరొకరిని ఈ కమిషన్ కు నాయకత్వము వహించాల్సిందిగా కోరడం జరిగింది. కాని వారు దీనిని తిరస్కరించారు. దీని తరువాత పదవీవిరమణ చెందిన హై కోర్టు న్యాయమూర్తులను కూడా కలిసారు. కాని వారు కూడా ఇంటువంటి పనికి ఒప్పుకోవడము లేదు అని తేటతెల్లం చేసారు. రాజకీయ రంగులు పులిమిన ఈ పనికి ఎవ్వరూ తోడ్పదకపోవడంతో ఈ ప్రభుత్వం నైతికముగా వంటరి అయినది.

ఇదే విధముగా లోక్పాల్ యొక్క సభ్యులను మరియు అధ్యక్షున్ని నియమించుటకొరకు సెలక్షన్ కామిటీని నియమించే యత్నంలో, ప్రధాన మంత్రి మరియు ఆయన అభిప్రాయాన్ని సమ్మతించే వారు ప్రముఖులు అయిన జస్టిస్ వెంకటాచలయ్య, ఫలి ఎస్. నారిమన్, సోలి జె. సొరాబ్జీ, కె. పరాసరన్, కె.కె. వేణుగోపాల్, మరియు హరీష్ సాల్వే లాంటివారి పేర్లను ఆ కమిటీ యొక్క న్యాయనిర్ణయ వర్గములో చేర్చేందుకు ఒప్పుకోలేదు. సర్చ్ కమిటీ నియమించినప్పుడు ప్రభుత్వము, ప్రభుత్వ న్యాయవాదులు

ముగ్గురిలో ఒక్కటి లేదా దానికన్నా ఎక్కువ ప్రభుత్వ న్యాయవాదుల పేర్లను సిఫార్సు చేసింది. దానికి శ్రీమతి సుష్మ స్వరాజ్ గారు ఒప్పుకోలేదు.

జనవరి 20, 2014 మరియు జనవరి 30, 2014 తేదీల్లో నేను ప్రధాన మంత్రి కి రాసిన ఉత్తరాలలో లోక్పాల్ మరియు లోకాయుక్త చట్టంకింద తయారుచేసిన నియమాలు ఆ చట్టానికే వ్యతిరేకముగా ఉన్నాయి అని విన్నవించాను. ప్రభుత్వం సెలక్షన్ మరియు సర్చ్ కమిటీ ల యొక్క అధికారాలను వారికీ దూరము చేసింది. సర్చ్ కమిటీ కేవలం గుమాస్తా పనులకు మాత్రమె పరిమితాము చేసింది. నా అభ్యంతరారలన్నింటినీ సరైన జవాబు ఇవ్వకుండానే త్రోసిపుచ్చినారు. సర్చ్ మరయు సెలక్షన్ కమిటీల యొక్క అధికారాలను డిపార్టుమెంటు అఫ్ పర్సనల్ బలవంతముగా లాగేసుకున్నది అని నేను చెప్పాను. సెలక్షన్ కమిటీ నిర్వహించిన ఏ సభలోనూ సెలక్షన్ కి కావలసిన ప్రమాణాల గురించి నిర్ణయము తీసుకోలేదు. లోకపాల్ సభ్యులు మరియు అధ్యక్షులుగా వ్యవహరించడానికి ప్రముఖులను ఆహ్వానించాలి. కొందరు వారి పరపతిని విడిచి ఆ పదవులకు పైరవీలు మొదలు పెట్టారు.

శ్రీ ఫలి ఎస్. నారిమన్ మరియు జస్టిస్ కె.టీ. థామస్ సర్చ్ కమిటీలో సేవ చేయడానికి ఇలాంటి కారణాలే చూపించి అభ్యంతరం చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యములో ఉన్నతమైన వ్యక్తిని ఎంపిక చేయడం ప్రభుత్వంయొక్క లక్ష్యముగా లేదని వారు అభిప్రాయ పడ్డారు. లోకపాల్ ఆవిర్భవించక మునుపే దానికి హాని కలిగిస్తున్నారు అనేది స్పష్టం అవుతున్నది. ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని శంఖిస్తూ ఎప్పుడైతే ప్రముఖులు కూడా ఆ కమిటీలలో పనిచేయడానికి నిరాకరించారో అప్పుడే అది పూర్తిగా నైతికముగా వంటరి అయినది.

.............................